ఇప్పుడు జబ్బల్‌పూర్ అల్లరులనే తీసుకుందాము. ఈ అల్లర్లు ఎందుకు ప్రారంభమైంది ప్రభుత్వం సరిగా విచారించిందా? విచారించి, అవి ప్రారంభం కావడానికి కారకులైన వారిని శిక్షించిందా? ఈ ప్రశ్నలకు ఎక్కడా ప్రత్యుత్తరం లేదు. పైగా ఇక ఇప్పుడు మతకలహాలను రెచ్చగొట్టగల మనుష్యుల జాబితాను తయారు చేయగలమని మంత్రి అంటున్నారు. ఈ జాబితాను "జాగ్రత్తగా" కూడా తయారు చేయిస్తారట. ఆ జాగ్రత్త ఏటువంటిదో, ఆ జాబితా లక్షణం ఏమిటో తెలియదు.

ఎందుచేతనంటే, మతావేశం అనేది కులమతభాషాదురభిమానాలనేవి కొలతలకు అందే విషయాలు కావు. అధికారంలో వున్నవారు, లేకపోతే జాతీయోద్యోగిరచినవారు ఫలానావాడు సమాజ వ్యతిరేకి అని నిర్ణయిస్తే జాతీ సమాజ వ్యతిరేకుల జాబితాలోకి ఎక్కిపోవచ్చు. మరి ఇందులో రాజకీయాలు కూడా ప్రవేశించవని నమ్మకం ఎక్కడ? దేశంలో ఏ రాజకీయపక్షంలో ఈ రకం దురభిమానాలు లేకుండా వున్నాయి? ఇటువంటి విషయాలను అన్నింటిని కేంద్రం ఆలోచించినట్లు కన్పించదు.

బోతే సరిహద్దుల తగాదాలు మొదలైనవి ఎవరివల్ల సృష్టి అయినవి? ఇందువల్ల దేశం ఐకమత్యం దెబ్బతింటున్నదంటూ అరుస్తూ కుదుర్చుకున్నది అప్పుడు శ్రీ శాస్త్రి ఆ ఏర్పాటును ప్రజాస్వామ్య ధర్మసూత్రాన వల్లించి సమర్థించివున్నారు. ఆచరణలో ఈవిధంగా చేస్తూ, వాచామాత్రం మతతత్వవాదాలను, ఆతత్వాలను ఖండించి లాభం ఏమిటి?

అదీగాక దేశంలో ఎప్పుడు స్వాతంత్ర్య దినోత్సవం జరిగినా ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణా ప్రాంతంలో ఎక్కడో ఒకచోట (రహస్యంగానే అయినా) పాకిస్తాన్ పతాకారోహణోత్సవాలు జరుగుతూనే వున్నవి. ఈ విషయం

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష పదవి విషయంలో జరుగుతున్న తంతు

విచారణ ఏర్పాటుకు వత్తిడి - ముఖ్యమంత్రి నిరాకరణ

గవర్నరు లేఖపై విద్యామంత్రి ప్రతి - పక్షనాయకుని మధ్య వాగ్వివాదం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 30 - ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని నియామకము సందర్భముగా ఛాన్సలర్ శ్రీ భీమసేన్ నిచార్, విద్యామంత్రి శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావుగార్ల మధ్య నడచిన వుత్తరప్రత్యుత్తరాలు, అంశాలకు సంబంధించిన ఫైళ్ళు అన్నీ ఒక కమిటీని నియమించి క్షుణ్ణంగా పరిశీలించాలని నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్షనాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య కోరారు.

ఈ సమస్యనుగూర్చి ముఖ్యమంత్రి శ్రీ నిచార్ గ్రాసిన జాబును విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు సభలో చదివిన సందర్భములో శ్రీ సుందరయ్య పై విధముగా అన్నారు.

ద్రవ్య వినియోగ బిల్లులపై చర్చ ముగిసిన వెంటనే సభాపతి విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావును ఛాన్సలర్ గ్రాసిన జాబులోని భాగాలు మాత్రమే చదువుతున్నారనీ ఆయన జాబు పూర్తిగా చదవాలని కోరాను.

విద్యామంత్రి తాముచదువుతున్నది గవర్నరు (ఛాన్సలర్) వ్రాసినజాబు దాబాపు పూర్తిపాఠమే నన్నారు.

శ్రీ సుందరయ్య : జాబాపు పూర్తి పాఠమేగాని పూర్తిపాఠము కాదు. దాన్ని విద్యామంత్రి ఛాన్సలర్ గారు సన్నని ఈ లేఖను సభలో చదివిన అధ్యక్షత వహించారు. కావాలంటే ఆయన జాబు పూర్తి ప్రతిని చదువుతాను.

తరువాత విద్యామంత్రి ముఖ్యమంత్రికి ఛాన్సలర్ వ్రాసినలేఖ పూర్తిని చదివి వినిపించారు. లేఖ పూర్తిపాఠము ఈక్రింది విధముగా వున్నది.

"మార్చి 29 వ తేదీ 'దక్కన్ క్రానికల్'లో ప్రచురించబడిన శాసన సభ కార్యక్రమ నివేదిక గూర్చి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు నియామకమునకు గవర్నరు కోర్తిపేర్ల జాబితాను కోరారని ప్రతిపక్షనాయకుడు శ్రీ సుందరయ్య చెప్పినట్లు పడింది. అతేగాక చదువకి శ్రీ గోపాలస్వామి ఎన్నిక పూర్తి అయినతరువాత ఆఖరు క్షణంలో తనకొడుకు ఆ పదవికి నియమితులయ్యే నిమిత్తము ఉపరాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ రాష్ట్రపతి కోరి పంపిన పేరినందున కోర్తిజాబితా కోరి పట్టుకొని శ్రీ సుందరయ్య అన్నట్లు పేర్కొనబడింది.

మీతో పాటు నేనుకూడా ప్రతిపక్షము పోయకుండులాంటి హాస్యాస్పదమైన పెద్దమనిషి ఉపాధ్యక్షుడవకుండ శ్రీగోపాలస్వామి పేరు ఖరారు అయిన తర్వాత డా॥ రాధాకృష్ణన్ పేరుగాని నియమించే నిమిత్తము ఉపరాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణనుండి శ్రీ నిచార్ కోరినట్లు తెలుపబడిన ప్రకటనతో ఏకీభవించినందుకు విచారిస్తున్నాను. ఆ హోర్తి అందుకున్నది ఛాన్సలర్ అనే భావమే అయితే తప్పకొంగకనను నియమించగోరగూడదు. ఉపరాష్ట్రపతిగారిది ఇందులేమీ అందలేదని నమ్మకంగా చెపుతున్నాను. నాకు సంబంధించినంతవరకూ ఉపాధ్యక్షుడు రాధాకృష్ణన్ వున్నట్లు తెలియదు. ఆయన పేరు ఆ జాబితాలో వున్నదని నాకు తెలియదు. ఆయన పేరు ఆ జాబితాలో వున్నట్ల

...వ్యప్రాంతంలో ...ుల ప్రాబల్యం

...కు సైన్యాల తరలింపు

...ీ 29 ... చెందిన ... ముట్టడి ...ించినందున ...ం త్రిశూలీ ...లా సైన్యాన్ని ... లోయ రాజ ...వాస 48 మైళ్లలో

... లోయలోని అధికారులుమాత్రం ... వాదుల చెదిరింపులు ఏమీ కొన ... ఉధృతపడబలిసిన అవసరం లేదనీ ... గా చెప్పారు

...ుత్తరప్రాంతపు ఒకటవ జిల్లాలో ... ట్ల దౌర్జన్యవాదుల కింపా ... పొనుకున్నదానే పడంతులు విస్తా ... పున్నందున ఎర్రఇసుక గుట్టల ...లో జల విద్యుత్పత్తి ప్రా జెక్టు ...ణంలో పాల్గొంటున్న భారతీయు ...జనిర్లు మొదలైనవారు, వారి వారి ...లను అక్కడి నుంచి వలసి

... లో జాలనుంచీ ఆ ప్రాంతంలో ...వాదులు నిరోధ కార్యక్రమం ...న్నట్లుగా గ్రామాలనుకొల్లగొను ...నీ, నిప్పు కూడా ఒకచోట ... బృందానికి వారికి పెద్ద సంఘ ...ందనీ విడబడకుండా వార్తలు ...

... లో ఈ మధ్యాహ్నంవరకు ...వాదులు ఊహాపూర్వంగా ... పున్నాయి

ఈ కార్యక్రమానికు కారకులు ఎవ ...నేది కనుగొనేనిమిత్తం ఏ విన్న ... ఒక ... తీకమందినీ, ఇవ్వాళ మరో ఇరవై ...మందినీ, అరెస్టు చేశారు. ఈ కార్య ...క్యాన్ని అంచిపేన కార్యక్రమాన్ని సైన్యం ...కించిందనీ, భయపడ నక్కరలేదనీ ...అక్కడి ప్రజలకు చాటి చెప్పారు.

భారత్ షంషేర్ విడుదల

...రాజా రద్దుచేసినపార్లమెంటులో ప్రతి ...లపక్షం నాయకుడు శ్రీ భారత్ ... ఇవ్వాళ విడుదలచేశారు ...ప్రభృతులతోపాటే తాయ ...విడుచున్నారు.

... సూచ్యా పరిపక్షత్తు ... పరిక్షత్తుకూడా రాజుచే ...నిషేధింపబడిన పార్టీయే అయినా ...తాయవను విడుదల చేశారంటే, బహుశా ...యన రాజుతో సహకరించగలదని ...ప్రభుత్వం భావించి వుంటుందని అను ...కొంటున్నారు.

కొత్త రాజ్యవ్యవస్థ

నేపాల్‌లో రాజు కొలువుతీర ...పెట్టింది పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, ...మ్యానిజాల మేలుకలయికతో కూడిన ...తన రాజ్యవ్యవస్థ అని విదేశాంగ ...ంత్రి డాక్టర్ తులసీగిరి అన్నారు

... కమ్యూనిజం ఒకవైపు, ...రతదేశపు ప్రజాస్వామ్యం మరో ...పుజా వున్న నేపాల్‌కు ఇటువంటి ...తి వ్యవస్థ చాలా తగివుంటుందని ...యన అన్నారు

హిల్లరీకి జుల్మానా

...ఆస్ట్రేలియాం శిఖరాన్ని అనుమతి ...ధిరోహించినందుకు ... నేపాల్ ప్రభుత్వం ... జుల్మానా వేయ

కార్లవేగం నిరోధానికి ప్రత్యేక పోలీసుదళం

డిప్యూటీ పోలీసుకమీషనర్ వెల్లడి

హైదరాబాద్ మార్చి 26 రహదారి ప్రమాదాలవల్ల గతసంవత్సరం 39 మంది మరణించారనీ 1959 లో కన్న (42) ఇది తక్కువ అనీ రాజధాని రహదారి ప్రమాదాల వార్షిక నివేదికవల్ల తెలుస్తోంది

1959 లో రహదారి పోలీసు (ట్రాఫిక్)లు 124 కేసులు నమోదుచేస్తే ఈ 1960 లో 107 కేసులు నమోదు (రిజిస్టరు) చేశారు ఈ అంచనాలవల్ల రోడ్డుప్రమాదాల తగ్గుదల తెలుస్తోంది

ఈ 39 మరణాల్లో 25 కేసులు రోడ్ల కీలకప్రదేశాలలో ప్రయాణికుల నిర్లక్ష్యం వల్ల సంభవించినవి మిగిలిన 14 కేసులు కార్లు, మోటార్ల డ్రైవర్లు వేగంగా నడపటంవల్ల సంభవించినవి ఇలా తీవ్రంగా నడిపేవారిపై తగు చర్యలు తీసుకోవటం కూడా జరిగింది

గత సంవత్సరం పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొన్నందుకు రోడ్డు రవాణాశాఖ డ్రైవర్లు 12 మందిపైన ఇంకా ఎక్కువగా ప్రైవేటు మోటార్ల డ్రైవర్లపైన పోలీసులు కేసులుపెట్టారు.

పోలీసు డిప్యూటీ కమీషనరు శ్రీ అబ్దుల్ సలామ్ బహుభాషా(బహుదేశాలకి) రక్షణ వారధివారల వత్రాలు వంచిపెట్టేందుకు రోడ్డుపైన ఆటోమేటిక్ సిగ్నలులు ఏర్పాటు చేసేందుకూ రోడ్డు ప్రయాణికులలో రహదారి ఉపయోగించటం తెలియజేసే ప్రణటువత్రాలు తయారుచేసేందుకూ చాలా ధనం వెచ్చించామని అన్నారు

వేగంగా కార్లు నడిపేవారిని అదుపులోకి తెచ్చేందుకై పోలీసు వంచారదళాన్ని (ఫ్లయింగ్ స్క్వాడ్) ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం ధనం మంజూరు చేసిందని ఈ దళం నగరంలోని వివిధ కేంద్రాలు పరిశీలిస్తూ మెరుపుదాడులు జరిపి కార్ల వేగాన్ని నిరోధిస్తుందనీ వల్ ఇన్‌స్పెక్టరు హోదాగల ఇద్దరు అధికార్లు మోటారు కార్లపై కన్నువేసివుంటారనీ అతివేగంగా పోయే మోటారుకార్లను వెంటాడి పట్టుకుంటారనీ శ్రీ సలాం అన్నారు

ఈ సంవత్సరం రహదారి అభివృద్ధి ఇంకా అరుచోట్ల ఆటోమేటిక్ సిగ్నల్స్ ఏర్పాటు జరుగుతాయనీ శ్రీ సలాం అన్నారు

లోక్‌సభలో మంత్రి నిర్లక్ష్యపు జవాబు

ఉప సభాపతి మందలింపు

న్యూఢిల్లీ మార్చి 29 ఇటీవల 28 మందిని అహుతిగొన్న జలగాన్ నూనె ఫ్యాక్టరీ అగ్నిప్రమాదం గురించి లోక్‌సభలో ప్రశ్నకు సమాధానం చెప్పినందుకు కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ అబీదాలీ, చేపర్యాగా జవాబు చెప్పినందుకు ఉప సభాపతి హుకుం సింగ్ మందలించారు.

ఈ ప్రమాదం విషయం కేంద్రానికి గాక రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినదని ముఖ్యశ్రీ అబీద్ అలీఅన్నారు

ఈ రకంగా నిర్లక్ష్యపు సమాధానాన్ని మంత్రి ఇచ్చినందుకు- అనేక మంది ప్రతిపక్ష సభ్యులు అధికారపక్షం రాష్ట్ర ప్రభుత్వానికి టెలిగ్రాం పంపాము గాని ఇంకా జవాబురాలేదని అబీద్ అలీ అన్నారు.

సమాధానం అందగానే ఉపమంత్రి ఈ సభవారి ముందు పెట్టాలని ఉప సభాపతి అన్నారు

పనేగడా-అని అబీదాలీ జవాబిచ్చారు. ఉపసభాపతి మంత్రిని మందలిస్తూ కాకు పనేగడా అనడం జవాబు కాదని, "చెప్పాల్సినసమాధానం లేదని అంటే సభ్యులు తమచేతనైన పనిచేసుకో గలరని అన్నారు. ఈ ప్రతిపాదనను తిరువాత చర్చించవచ్చని సభాపతి వాయిదా వేశారు

శ్రీ మండుముల నరసింగరావు

హైదరాబాద్, మార్చి 30 ఆంధ్ర రంగిక శాఖామంత్రి శ్రీ యం నరసింగ రావు, ఏప్రిల్ 5 న లేదీన న్యూఢిల్లీ వెళ్లి 12 న లేదీన తిరిగివస్తారు.

టాంగనీకాకుసంపూర్ణ స్వాతంత్ర్య ప్రదానం

డిసెంబరు 28-కి ముహూర్త నిర్ణయం: ఆఫ్రికన్ల ఆనందోత్సాహాలు

దార్ ఎస్సలామ్, మార్చి 29 టాంగన్యీకా వచ్చేడిసెంబరు 28-న సంపూర్ణ స్వాతంత్ర్యం పొందగలదని బ్రిటిష్ వలసశాఖా మంత్రి ఇయాన్ మాక్లియాడ్ నే డిక్కడ ప్రకటించినప్పుడు వేలాది ఆఫ్రికన్లు 'ఉహురూ' (స్వాతంత్ర్యం) అనే నినాదంతో దిక్కులు ప్రతిధ్వనించేటట్లు చేశారు

స్వాతంత్ర్య చిహ్నమైన పచ్చని రెమ్మలు చేతపటుకొని పూర్తుతూ ఆ ప్రజానీకం పంతోషంతో గంతులు వేశారు. తమప్రధాని జూలియస్ న్యేరే రీని మూపుల మీద ఎక్కించుకొని విజయోత్సాహంతో ఊరేగించారు కొండజాతుల భేరీ వాద్యాలతో భూ సభోంతరాళాలు మార్మోగాయి.

టాంగన్యీకా భవిష్యత్తునుగురించి ఈ వారంలో ఇక్కడ శ్రీ మూర్తి యాడీ, టాంగన్యీకా నాయకులు సమాలోచనలు జరిపారు అని సమాచారమైన తర్వాత సంపూర్ణ స్వాతంత్ర్యానికి నిర యించిన తేదీ వెల్లడించబడింది ఈ సందర్భం లో చేయబడిన అధికార ప్రకటనలో "స్వాతంత్ర్యం పొందటానికి ముందు రోజు మే 1 న లేదీ నుంచీ టాంగన్యీకా పూర్తి స్వపరిపాలనకలిగి వుంటుం దని వెల్లడించారు

స్వాతంత్ర్యం పొందిన మీదట టాంగన్యీకా కామన్వెల్త్‌లో సభ్యత్వానికి దరఖాస్తు పెట్టుకొంటుందని కూడా తెలిపారు

ప్రభుత్వ ప్రసంగ సంగ్రహానికి ముందు ఈ దేశం జర్మనీ తూర్పు ఆఫ్రికాలో భాగంగా వుండేది ఆతర్వాత కొంతకాలం బ్రిటిష్ పరిపాలనలో వుండేది

ఆఫ్రికన్ జాతి సమితి తరఫున, దరిమిలాను బహుళ రాజ్య సమితితరఫున బ్రిటన్ ఈ దేశానికి ధర్మకర్తృత్వం వహించి పాలించింది ప్రస్తుతం అమలులోవున్న ధర్మకర్తృత్వ ఒప్పందాన్ని రద్దుచేయవలసిందిగా బ్రిటన్ 'సమితిలో' ఒక తీర్మానాన్ని ప్రతిపాదించ బోతున్నది

మూడవ పంచవర్ష ప్రణాళిక

నికరరూపం ఇచ్చేందుకు ఇంకో నెల పడుతుందట

న్యూఢిల్లీ, మార్చి 28 మూడవ పంచవర్ష ప్రణాళికకు నికరమైనరూపం ఇవ్వటానికి ఇంకో నెల కాలాలు పడుతుందనీ, ప్రస్తుత సమావేశం ముగిసే లోపుగానే దానిని పార్లమెంటుకు సమర్పించటానికి శాయశక్తులా యత్నిస్తామనీ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఇవ్వాళ లోక్‌సభలో తెలిపారు

ప్రణాళికను సభకు ఎప్పుడు సమర్పిస్తారని సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ అడుగగా మంత్రి ఈ విధంగా చెప్పారు

కాన్పూరులో అగ్ని ప్రమాదం ఒకని మృతి

కాన్పూర్, మార్చి 29 నేటి ఉదయం ఇక్కడి 'దాల్ మండీ' లో సంభవించిన అగ్నిప్రమాదంలో ఒకరు మరణించారు రు 7 లక్షలకు పైగా నష్టము సంభవించినట్లు అంచనా వేశారు

ఉద్యోగుల మండలుల ఏర్పాటుకు నిర్ణయం

శ్రీ సంజీవయ్య ప్రకటన

సిబ్బంది, రాష్ట్రాధిపతుల పద్దుకు అమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 29 అధికారులు, ఉద్యోగుల, మధ్య మంచి సమన్వయము ఏర్పరచేందుకు "ఉద్యోగుల మండలులు" ఏర్పాటుచేసేందుకు రాష్ట్రమంత్రివర్గం నిశ్చయించిందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడు ఆంధ్రశాసన సభలో ప్రకటించారు

ఈ విషయంలో వివరాలను తయారు చేయవలసిందిగా ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిని కోరామని ముఖ్యమంత్రి చెప్పారు

తన శాఖకు సంబంధించిన పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య "ఒక సభ్యుడు మాట్లాడినట్లు రాష్ట్రములో లాకమీషన్‌ను నియమించే విషయాన్ని ప్రభుత్వము పరిశీలిస్తున్నది సంఘం నిర్వహించవలసిన కార్యక్రమాలు (విధులు) వగైరాలను జాగ్రత్తగా తయారుచేయవలసి వున్నది

తెలుగును ప్రభుత్వ (అధికార) భాషగా ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం కొంతకాలం క్రితం నిశ్చయించింది మొదట కొన్ని జిల్లాలలోని కాలాకాఖలలో తెలుగును ప్రవేశపెట్టాము ప్రాముఖ్యమైన తెలుగు పైపుమిషన్‌లు లేకపోవడం ఈ విషయంలో పెద్ద అవరోధమైంది. వివిధ సంఘాల సూచనలను పరిశీలించిన తరువాత "శ్రీ బోర్డు" విషయం నిర్ణయించేందుకు మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేయబడింది"

ముఖ్యమంత్రి సమాధానము అయిన తరువాత సభవారు రాష్ట్రాధిపతులు, మంత్రులు, రాజధాని సిబ్బంది పద్దు క్రింద రూ 1,64,82,500, రాష్ట్రవిధాన మండలి పద్దుక్రింద రూ 84,52 800, న్యాయపాలన క్రింద రూ 1,08,89, 800 మంజూరు పోలీసు పద్దు క్రింద రూ 5,98,76,500 లు మంజూరు చేశారు. ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన కోత తీర్మానాలన్నీ వీగి పోయాయి

తమ 130 నిముషాల ప్రసంగములో ముఖ్యమంత్రి శర్చలో పాల్గొన్న 36 మంది సభ్యులు ప్రస్తావించిన అంశాలన్నింటికి తరువాత సమాధానమిచ్చారు

అబ్కారీ శాఖకు సంబంధించి గ్రామాలు గా వున్న గ్రామాలను విడదీసి సుతిక యివ్వడం గీత పారిశ్రామికుల శ్రేయస్సుదృష్ట్యా జరిగింది ఎందువల్లనంటే గ్రామాలు గ్రూపులుగా చేర్చబడినప్పుడు గీత పారిశ్రామిక సంఘాలు పాలీశా ఎనిమిది తొమ్మిది అక్షరాలు రూపాయలు కట్టవలసిన స్థితి ఏర్పడుతున్నది. అంత మొత్తం వారు కట్టలేరని ప్రభుత్వం గ్రూపులను విభజించింది

తెలంగాణా మంత్రులు తెలంగాణా ప్రజలకు న్యాయం జరిగేటట్లు చేయడానికి పాటు పడకుండా, తమ పదవులు కాపాడుకోవానికే తంటాలు పడుతున్నారనడం న్యాయంకాదు, మూడవ ప్రణాళికలో తెలంగాణా అభివృద్ధికి హెచ్చుమొత్తాలు ఖర్చుపెట్ట సంకల్పించాము ప్రాజక్టులవల్ల లాభం పొందలేని ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో ప్రాధాన్యతకి యిస్తాము

"శాసనసభల స్వతంత్ర ప్రతిపత్తి విషయం నేను, సభాపతి, పరిషత్ అధ్యక్షులు, అర్థిక మంత్రి, కూర్చుని చర్చించాము కొన్ని నిర్ణయాలకు వచ్చాము వాని ప్రకారం శాసనసభ కార్యాలయంలో జాన్ - గెజిటెడ్ ఉద్యోగులను నియమించే అధికారాలు ఉభయసభల అధ్యక్షులకు వుంటుంది గెజిటెడ్ ఉద్యోగుల నియామకం మాత్రం పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు పోవాల్సి వుంటుంది.

'శాసనసభ్యులలో సలహా సంఘాలు"

"వివిధ ప్రభుత్వ శాఖలకు సలహాలు యివ్వడంకు శాసన సభ్యులు తదితరులతో కూడిన సలహా సంఘాలు ఏర్పరచాలన్న కూడిన బాగానే వున్నది ఈ విషయం ప్రభుత్వం పరిశీలిస్తోంది న్యాయసంఘం (లా కమిషన్) ఏర్పాటుచేసే ప్రతిపాదన విరమించబడలేదు ఇంకా ఆలోచనలోనే వున్నది ప్రతి జిల్లాలోను మునిసిఫ్ - మేజిస్ట్రేటులను నియమించాలన్న కూడనను హైకోర్టు వారికి పంపుతాము పోలీసు వారి వద్ద దాఖలు చేసే అర్జీలకు పొంపులు అతి కిందనక్కరలేదని ప్రభుత్వం ఉత్తరువు జారీ చేసింది

'హరిజనులకు అన్యాయం జరుగుటలేదు

"హరిజన సమస్యలనుగూర్చి సభవారు చేసిన రెండు గంటల చర్చలో చెల్లదైన సూచనలను ప్రభుత్వం తప్పక పరిశీలిస్తుంది ఇళ్ళస్థలాల విషయంగాని, బంజరుభూముల విషయంగాని హరిజనులకు అన్యాయం జరగకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యం

"తెలంగాణా కౌలుదారీ చట్టము చెల్లనేరదని హైకోర్టు యిచ్చిన తీర్పు ఫలితంగా, కౌలుదారులకు ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటుంది ఆర్థికపరమైన ఇబ్బందులు కలిగి కౌలుదారులు పంటూంది ఆర్థికపరమైన ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ మార్గం వున్నదా అని మేము ఆలోచిస్తున్నాము

"పెల్లూరు, కొయ్యూరు తాలూకాలలో చేరువుగర్భాలను పూడుచేసుకున్న పదిహేలుమంది పేదలవిషయం పరిశీలించి ఎలాంటి అభ్యంతరములేదని తెలిస్తే వారికి ఆ భూములు పూడుకు యిస్తాము

"ఆంధ్ర ఉపాధ్యాయులకు మద్రాసులో అన్యాయం"

"తిరువరి మునిసిపాలిటీకి దేవస్థానం వారు ధన సహాయం చేయాలన్నడం న్యాయమైనదే ఈవిషయం దేవస్థానం బోర్డువారికి నివేదిస్తాము ఆంధ్రరాష్ట్రములో సెకండరీ గ్రేడు శిక్షణ పూర్తిచేసిన, పట్టా స్కూల్ అవార్డు పొందినవారు మద్రాసు ప్రాంతానికివోయిన ఉపాధ్యాయులను హైయ్యర్ గ్రేడు ఉపాధ్యాయులుగా మద్రాసు వారు పరిగణిస్తున్నారని ఒక సభ్యుడు అన్నారు. అల్లా చేయడం న్యాయం కాదు ఈ విషయంలో మద్రాసు ప్రభుత్వం వారికి, అవసరమయితే కేంద్రప్రభుత్వంవారికి కూడా వ్రాసి ఆ ఉపాధ్యాయులకు న్యాయంకలిగేలా చూస్తాము

'విధానసౌధ - విషాదసౌధ"

"సెక్రటేరియట్‌కు సూచన భవనాలను పెద్దఎత్తున నిర్మించడం తప్పడంలేదు శ్రీ సుందరయ్యగారన్నట్లు కింగ్‌సుబాలలోని 'విధాన సౌధ' మాదిరిగా గాని, 'విషాద సౌధం' మాదిరిగా గాని నిర్మించడం మా ఉద్దేశ్యంకాదు ఉపయోగకరంగా వుండే భవనం నిర్మించడమే మా ఉద్దేశ్యం శ్రీ సుందరయ్య ప్రస్తుత సచివాలయం ప్రక్కన వున్న స్థలంలో ఒకమంత్రి క్షుద్రత్వ స్థలాన్ని ఆక్రమించుకుని గృహనిర్మాణం చేశారని, అందువల్ల సచివాలయ భవనాలు ఆ ప్రదేశంలో కట్టడానికి ప్రభుత్వం సుముఖంగా లేదని ఆరోపించారు. ఇది బాగుకాదు. ఒకమంత్రి ఆక్రమించారన్న అస్థలం ఇప్పుడు నిజాంలో వున్నది ఆ వివాదం పరిష్కారమైనాక దాని యాజమాన్యం నిర్ధారణ అయినపిమ్మట ప్రభుత్వం అవసరమయిన చర్య తీసుకుంటుంది మంత్రి కాబట్టి ప్రభుత్వం మన్నుకుండదు మంత్రి కానివ్వండి, మహామంత్రి కానివ్వండి, రాజు కానివ్వండి, మహారాజు కానివ్వండి ప్రభుత్వం తీసుకోవలసిన చర్య తీసుకుంటుంది

'మంత్రులను వ్యక్తిగతంగా విమర్శించడం అన్యాయం'

"శ్రీ సుందరయ్యగారు, మరికొంతమంది ప్రతిపక్ష సభ్యులు కొందరు మంత్రులను వ్యక్తిగతంగా కూడా విమర్శించారు ఉపముఖ్యమంత్రి భూపాల్వాలకు అనుకూలదినికూడా ఆరోపించారు అది న్యాయంకాదు ఉపముఖ్యమంత్రి న్యాయబుద్ధి కలవారు ఇళ్ళస్థలాలు, బంజరుభూముల పంపకం మొదలయిన విషయాలలో హరిజనులకు న్యాయం కలగాలనేదే వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలనేది ప్రభుత్వ విధానం వదిలివేసిన చెరువులను, సాగుకు యివ్వాలనే విషయం ఆలోచిస్తున్నాము అదేవిధంగా ప్రాజక్టులన్నీ మునిగిపోయే భూములు అనేటంతో ఎప్పుడో ప్రాజక్టులు వస్తాయని పరిస్థితిని అనిశ్చితంగా వుంచడం మంచిదిగాదు ఈవిషయంలోగూడా ప్రభుత్వం ఒక నిర్ణయం చేయాల్సివుంది

'సహకారశాఖామంత్రి ప్రజా వ్యతిరేకి!'

"సహకారశాఖామంత్రి కమ్యూనిస్టు వ్యతిరేకి' అని ప్రతిపక్షసభ్యులు ఆరోపించారు

శ్రీ కె ఎల్ నరసింహారావు (కమ్యూ) కమ్యూనిస్టువ్యతిరేకికాదండీ ఆయన ప్రజలకే వ్యతిరేకి

ముఖ్యమంత్రి సహకారశాఖామంత్రిని చూచిసవాలెరురూ అవిధంగా అనకు, హుమ్యాత, పాకీల్యాత, వినయసంపద భక్తితాత్పర్యాలుకల వ్యక్తి ఆయన హైకోర్టుతీర్పులు విషయం ప్రభుత్వం పరిశీలించి తగుచర్యలు తీసుకుంటుంది హైకోర్టుతీర్పులను ధిక్కరించడం మా అభిమతంకాదు అలా ధిక్కరించలేము కూడా ధిక్కరిస్తే కోర్టుధిక్కరణ నేరమవుతుందకు వస్తుంది

"ఉద్యోగుల కనీసవేతనం రూ 100 వుండాలి'

"రుమ్రములో ఆఖరు తరగతిఉద్యోగి నెల వేతనం కనీసం వందరూపాయలుండాలనేదే నా ధ్యేయం కాని పూర్తి పంటూంది అర్థికపెన్ను లేకాలా లేక మరదైనా ప్రత్యామ్నాయ మార్గం వున్నదా అని మేము ఆలోచిస్తున్నాము

"నెల్లూరు, కొయ్యూరు తాలూకాలలో చేరువుగర్భాలను పూడుచేసుకున్న పదిహేలుమంది పేదలవిషయం పరిశీలించి ఎలాంటి అభ్యంతరములేదని తెలిస్తే వారికి ఆ భూములు పూడుకు యిస్తాము

"ఆంధ్ర ఉపాధ్యాయులకు మద్రాసులో అన్యాయం"

"తిరువరి మునిసిపాలిటీకి దేవస్థానం వారు ధన సహాయం చేయాలన్నడం న్యాయమైనదే ఈవిషయం దేవస్థానం బోర్డువారికి నివేదిస్తాము ఆంధ్రరాష్ట్రములో సెకండరీ గ్రేడు శిక్షణ పూర్తిచేసినా, పట్టా స్కూల్ అవార్డు పొందినా మద్రాసు ప్రాంతానికివోయిన ఉపాధ్యాయులను హైయ్యర్ గ్రేడు ఉపాధ్యాయులుగా మద్రాసు వారు పరిగణిస్తున్నారని ఒక సభ్యుడు అన్నారు. అల్లా చేయడం న్యాయం కాదు ఈ విషయంలో మద్రాసు ప్రభుత్వం వారికి, అవసరమయితే కేంద్రప్రభుత్వంవారికి కూడా వ్రాసి ఆ ఉపాధ్యాయులకు న్యాయంకలిగేలా చూస్తాము

'విధానసౌధ - విషాదసౌధ"

"సెక్రటేరియట్‌కు సూచన భవనాలను పెద్దఎత్తున నిర్మించడం తప్పడంలేదు శ్రీ సుందరయ్యగారన్నట్లు కింగ్‌సుబాలలోని 'విధాన సౌధ' మాదిరిగా గాని, 'విషాద సౌధం' మాదిరిగా గాని నిర్మించడం మా ఉద్దేశ్యంకాదు ఉపయోగకరంగా వుండే భవనం నిర్మించడమే మా ఉద్దేశ్యం శ్రీ సుందరయ్య ప్రస్తుత సచివాలయం ప్రక్కన వున్న స్థలంలో ఒకమంత్రి క్షుద్రత్వ స్థలాన్ని ఆక్రమించుకుని గృహనిర్మాణం చేశారని, అందువల్ల సచివాలయ భవనాలు ఆ ప్రదేశంలో కట్టడానికి ప్రభుత్వం సుముఖంగా లేదని ఆరోపించారు. ఇది బాగుకాదు. ఒకమంత్రి ఆక్రమించారన్న అస్థలం ఇప్పుడు నిజాంలో వున్నది ఆ వివాదం పరిష్కారమైనాక దాని యాజమాన్యం నిర్ధారణ అయినపిమ్మట ప్రభుత్వం అవసరమయిన చర్య తీసుకుంటుంది మంత్రి కాబట్టి ప్రభుత్వం మన్నుకుండదు మంత్రి కానివ్వండి, మహామంత్రి కానివ్వండి, రాజు కానివ్వండి, మహారాజు కానివ్వండి ప్రభుత్వం తీసుకోవలసిన చర్య తీసుకుంటుంది

'మంత్రులను వ్యక్తిగతంగా విమర్శించడం అన్యాయం'

"శ్రీ సుందరయ్యగారు, మరికొంతమంది ప్రతిపక్ష సభ్యులు కొందరు మంత్రులను వ్యక్తిగతంగా కూడా విమర్శించారు ఉపముఖ్యమంత్రి భూపాల్వాలకు అనుకూలదినికూడా ఆరోపించారు అది న్యాయంకాదు ఉపముఖ్యమంత్రి న్యాయబుద్ధి కలవారు ఇళ్ళస్థలాలు, బంజరుభూముల పంపకం మొదలయిన విషయాలలో హరిజనులకు న్యాయం కలగాలనేదే వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలనేది ప్రభుత్వ విధానం వదిలివేసిన చెరువులను, సాగుకు యివ్వాలనే విషయం ఆలోచిస్తున్నాము అదేవిధంగా ప్రాజక్టులన్నీ మునిగిపోయే భూములు అనేటంతో ఎప్పుడో ప్రాజక్టులు వస్తాయని పరిస్థితిని అనిశ్చితంగా వుంచడం మంచిదిగాదు ఈవిషయంలోగూడా ప్రభుత్వం ఒక నిర్ణయం చేయాల్సివుంది

పెదనగరాలలో హైద్రబాద్‌కుస్థానం

జనాభాలో బొంబాయిది అగ్రతాంబూలం

న్యూఢిల్లీ, మార్చి 27: మనదేశంలో గుర్తించిన నగరప్రాంతాలలో బొంబాయినగరానికి అత్యధిక జనాభా (41 లక్షల 50 వేలు) వున్నదని తెలుస్తోంది చుట్టుపక్కల వున్న చిన్నగ్రామాలను కూడా కలుపుకుంటే కలకత్తాలో అత్యధిక జనాభా (55 లక్షలు) వున్నది నగర విస్తీర్ణం 144 04 చ కి మై

ఇతర నగరాల జనాభా: న్యూఢిల్లీ ఢిల్లీ: 28 లక్షల 10 వేలు, మద్రాసు 17 లక్షల 30 వేలు, హైదరాబాదు: 12 లక్షల 50 వేలు, అహమ్మదాబాదు 11 లక్షల 40 వేలు

మన శక్తికనుదనవలేకుండా కృషిచేస్తాను ఉద్యోగుల పర్యేను నిబంధనలను మార్చవలసిన అగత్యాన్నిగూడా ప్రభుత్వం గుర్తించింది ఈ విషయంలో అవసరమయినదర్యా ప్రధాన కార్యదర్శి సలహా మేరకు ప్రదిన పులతో ప్రభుత్వం తీసుకుంటుంది

"పబ్లిక్ వర్క్స్ శాఖ విషయమయి, ప్రత్యేకోద్యోగిని నియమించి త్వరలోనే దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది

రాష్ట్రంలో పోలీసుశాఖ సక్రమంగా పనిచేస్తోందని చెప్పడానికి వేసు నంతో సిద్ధమున్నాను ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రంలో నేరాలసంఖ్య తక్కువఅని అంకెలు తెలియజేస్తున్నాయి ఆంధ్రప్రదేశ్ పోలీసు ఆటల విషయంలో భారత జేశంలోనే అగ్రస్థానం వహించారు. ఇందుకు మేము గర్వపడుతున్నాము

"పత్యులుచేసిన ప్రతిసూచన ఆయా ప్రభుత్వశాఖలు పరిశీలించి అవసరమయి నచర్య తీసుకుంటాయని కోరా యిస్తున్నాను అందుకల్ల సభ్యులు కోత తీర్మానాలు ఉపసంహరించుకుని అన్ని పద్దులను ఏకగ్రీవముగా ఆమోదించాలని అభ్యర్థిస్తున్నాను."

కాంగోకు భారతదళాలరాక యుద్ధానికి హెచ్చరికట

మె బుటూ తీవ్రవాదం: అమెరికా స్నేహ రహితంగా వ్యవహరించిందని విమర్శ

లియోపాల్డ్‌విల్లే, మార్చి 30 భారత పోరాటదళాలను కాంగోకు రప్పించడానికి అమెరికా విమానాలు సమకూర్చడం "అమిత్రచర్య" అని కాంగో సైనికనియంత జనరల్ జోసెఫ్ మొబుటూ నిన్న ఇక్కడ విమర్శించారు.

కాంగోలోని బహుళరాజ్య సమితి దళాలలో పని చేసేందుకు భారత్ పోరాట పటాలాలను పంపడాన్ని శ్రీ మొబుటూ ఖండించారు కూడా

"భారత పటాలాలు రావడం దురాక్రమణగాను, యుద్ధ చెదరింపుగాను కాంగోలీలు పరిగణిస్తున్నారు' అని ఆయన ప్రకటిస్తున్నారు.

లుముంబా అభిమానుల ఉపసంహరణ

కాస్టాంటార్ రాష్ట్ర పరిధిదుగ కల 155 మైళ్ళ ప్రాంతంనుంచి లుముంబా అభిమానులైన సైనికులు వెనుకకు మరలి వారని శ్రీ మొబుటూ పత్రికావిలేఖరులతో ముచ్చటిస్తూ పేర్కొన్నారు.

ప్రత్యర్థి సైనికవర్గాల నాయకుల మధ్య రాజీ సంప్రదింపులు జరుగుతున్నట్లు ఆయన చెప్పడంకూడా

సమితి "బోర్కం' ప్రతిఘటన

జనరల్ మొబుటూ పత్రికావిలేఖరులకు ఒక ప్రకటన చదివి వినిపించారు. అందులో ఇలా వుంది:

"లియోపాల్డ్‌విల్లే, ఎలిజబెత్‌విల్లే (కటాంగా), జాన్వాంగా (దక్షిణపై సైనిక ప్రముఖులు జరిపిన సమావేశంలో దేశంలోని విద్రోహుల చర్యలకే గాక కాంగో ఆంతరంగిక వ్యవహారాలలో సమితి జోక్యాన్ని సయితం ప్రతిఘటించేందుకు పథకాలు రూపొందించబడినవి.

"సమితిదళాలు కాంగోలో సైనికులను నిరాయుధం చెయ్యి ప్రయత్నించినా సైన్యాన్ని పునర్నిర్మించ ప్రయత్నించినా ప్రతిచర్యలు తప్పవు

భారత పోరాటదళం కాళ ప్రత్యక్ష దురాక్రమణ ప్రమాదం తెచ్చిపెట్టింది యుద్ధం ప్రజ్వరిల్లి ప్రమాదం కూడా కలిగించింది అమెరికా తన రవాణా విమానాలను భారత్ వినియోగానికి పెట్టడం కాంగోపట్ల మైత్రీరహితంగా ప్రవర్తించడమే"

పత్రికా ప్రతినిధులగోష్ఠిలో లియోపాల్డ్‌విల్లే ప్రభుత్వ ప్రధాని శ్రీ జోసఫ్ ఇలియో, ఆయన విదేశాంగ మంత్రి శ్రీ జస్టిన్ బొంబాకో కూడా పాల్గొన్నారు

ఇలియో విలేఖరులతో ముచ్చటిస్తూ లియోపాల్డ్‌విల్లే రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ కిల్లియాఫాస్ కమిటూటూ తన (ఇలియో) ప్రభుత్వ ప్రతినిధిగా కాస్టాన్‌విల్లేకి ఎప్పుడు వెళ్లవలసిందీ తేదీ నిర్ణయం కాలేదన్నారు

మటూడీ రేవుకు సమితి దళాలలోని పౌర శిబ్బంది తిరిగి రావడానికి తన ప్రభుత్వము అనుమతించవలదని శ్రీ జోంబోకో అన్నారు. మటూడీ రేవులో సమితి సైన్యంపటుకు పుండ వలసిన అవసరం లేదన్నారు.

కులతత్వ నిర్మూలనకు నేర నిరోధకచట్టంక్రిందచర్య

ప్రభుత్వం సంకల్పం: లాల్ బహదూర్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 29 కులమత తగాదాలను రెచ్చగొట్టేవారికి లేక జాతీయ పరువుప్రతిష్ఠలను భంగపరచేవారికి నేరనిరోధకచట్టాన్ని వర్తింపజేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నట్లు దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లోక్‌సభలో వెల్లడించారు

'సంఘ విద్రోహశక్తులపైన, తగాదాలను రెచ్చగొట్టే వారిపైన నేరనిరోధక చట్టంక్రింద చర్య తీసుకోటానికి సభ ఆమోదిస్తుందనే ఆశిస్తున్నాను అని శ్రీ శాస్త్రి పేర్కొన్నప్పుడు సభలో హర్షధ్వానాలు చెలరేగాయి

కులమత వివాదాలను యిలాంటి యితరవిధాల చిక్కులను పురిగొల్పగల రకే అనుమానమున్న

దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీ

సెక్షన్ మిల్లుకు ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం

దుర్గాపూర్, మార్చి 29: భారత ప్రధాని, శ్రీ నెహ్రూ నేడు దుర్గాపూర్ ఉక్కు కర్మాగారంలోని సెక్షన్ మిల్లును ప్రారంభోత్సవం జరిపారు

ఈ ఉక్కు కర్మాగారం, భారత దేశం, ప్రత్యామ్నాయ టెక్నిక్ సహాయ, ఇస్కాన్ కంపెనీ సహకారంతో సమర్థవంతంగా నిర్మిస్తున్నది

నేడు ప్రారంభించబడిన సెక్షన్ మిల్లు రైలుపట్టాలు, ఫిష్ ప్లేటులు తదితర హార్డ్వేర్లను ఉత్పత్తి చేస్తుంది. ఈ నిర్మాణం వచ్చే నెలాఖరుకు పూర్తవుతుంది. ఇస్కాన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ డబ్ల్యు ఎస్ హిండస్, ప్రధానికి స్వాగతమిస్తూ, ఈ కర్మాగార నిర్మాణంలో కార్యక్రమం అంతకంటే కాలేదని, భారతదేశానికి ఉక్కు, ఇనుప పారిశ్రామికులు అవసరం ఎక్కువగా ఉన్నదని, ఆ అవసరాలు తీర్చడానికి దుర్గాపూర్ కర్మాగారం తన పాత్రను చాక్షుణ్యంగా నిర్వహించగలదని పేర్కొన్నారు. ఈ కర్మాగారంలో ఉక్కు ఉత్పత్తిని 10 లక్షలనుండి 16 లక్షల టన్నులవరకు పెంచడానికి పనుకున్న పథకం పూర్తయితే కూడిన విశేష ప్రయోజనం అని వారు తెల్పారు పెట్టుబడికి మించి అధిక ఫలం దీనివల్ల సమకూరుతుందని వారు పేర్కొన్నారు

సురినాం ప్రభుత్వం వ్యవసాయమంత్రి డా॥ రాంబరాన్ మిశ్రా కేంద్ర సమాజవికాసమంత్రి శ్రీ ఎస్. కె. దేవ్ మార్చి 24 న కలుసుకున్నారు.

సియర్రా లెవోనికి స్వాతంత్ర్య ప్రదానం

లండన్, మార్చి 26 పశ్చిమాఫ్రికాలోని సియర్రా లెవోనికి ఏప్రిల్ 27 న స్వాతంత్ర్య ప్రదానంచేసే బిల్లు ఇవ్వాళ బ్రిటిష్ రాణి ఆమోదముద్ర పడటంతో చట్టం అయిపోయింది పార్లమెంటు ఉభయ సభలూ ఈ బిల్లును ఇదివరకే ఆమోదించాయి

రాష్ట్రవార్తలు

మూల్పూరి సుబ్రహ్మణ్య శాస్త్రి షష్టిపూర్తి సన్మానం

తెనాలి, మార్చి 25: వ్యాకరణ వేదాంత విశారదులు, మహోపాధ్యాయ శ్రీ మూల్పూరి సుబ్రహ్మణ్యశాస్త్రిగారికి షష్టిపూర్తి సన్మాన కార్యక్రమాలు ఇటీవల రెండు రోజులపాటు జరిగినవి.

ఈ రెండు రోజుల్లో ఉదయం సాయంత్రము జరిగిన సభలకు శ్రీ శ్రీ శ్రీ విద్యాశంకర భారతీ స్వాములవారు (మొదటిరోజు ఉదయం), శ్రీయుతులు బులుసు అప్పన్నశాస్త్రి (సాయంత్రం) వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి (రెండవరోజు ఉదయం) మల్లాప్రగడ సుబ్బరామశాస్త్రి (సాయంత్రం) అధ్యక్షత వహించారు

కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీస్వామి శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రికి సువర్ణ కామాక్షి ప్రతిమా మంత్రాక్షతలు ప్రసాదించారు బాపట్ల శంకర విద్యాలయంవారు గుంటూరు మండల వేద ప్రవర్తక విద్వత్పరీక్షా కార్యస్థానంవారును సన్మాన సంఘం తరపున శ్రీ వాణిపేయాజుల వెంకటేశ్వరశాస్త్రి, శ్రీల తరపున అంకబాబు వరాజనీదేవి తదితరులు సన్మానపత్రాలు సమర్పించారు. శ్రీ బులుసు అప్పన్నశాస్త్రి, మధ్యశ్రీ శ పూర్ణప్రజ్ఞాచార్యులు శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రికి మూలవ పత్రాలు 5116 లు బహూకరించారు

శ్రీ గుంటూరు కాశేశ్వరరావు వందన సమర్పణతో ముగిసిన ఈ సత్కారాలు సన్మానోత్సవాలలో శ్రీయుతులు ముదిగొండ వెంకట్రామశాస్త్రి, ముదిగొండ వెంకటరామశాస్త్రి, వారుగంటి నరసింహయోగి ఇటూ పల్లపులు పురుషోత్తం ఇమ్మలమడక మాధవరామశర్మ శొన్నాభట్ల, వీరభద్రశాస్త్రి, మారి రామకోటిశాస్త్రి, గొళ్ళపూడి గోపాలకృష్ణశాస్త్రి, కుప్పా శివరామకృష్ణశాస్త్రి, పిలుపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి, ధర్మాల సుబ్బరాయశాస్త్రి, శ్రీపదం వెంకటరామకృష్ణశాస్త్రి, కోన వెంకటరాయశర్మ ఇంకా పలువురు పండితులు పాల్గొన్నారు (స్వ వి)

విజయనగరంలో భారతీతీర్థ దినోత్సవం

విజయనగరం మార్చి 26: 'భారతీతీర్థ' స్థాపక వినోత్సవం, స్మారకోత్సవం ఇటీవల రెండు రోజులపాటు కోటలోని పౌరతీమహాల్ ప్రాంగణంలో జరిగాయి ఈ సభలకు డా॥ బి. వి పంజీపరావు అధ్యక్షత వహించారు.

మొదటి రోజున వేదపఠనంతో సభ ప్రారంభమైంది. కార్యవర్గి శ్రీ కాంజేళుల సూర్యనారాయణమూర్తి తమ వివేదికలో 1924 నుండి 'భారతీతీర్థ' సల్పుతున్న సాహిత్య కృషిని వివరించారు తరువాత జరిగిన పండిత గోష్ఠిలో పండితులు తమ కావ్యాలను వినిపించారు సుమారు 20 మంది కవులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు సుమారు పాటక్చేరీ జరిగింది. ఈ కచ్చేరీలో శ్రీయుతులు కె. వి రెడ్డి (వాయులీనం), కె పీరభద్రరావు, శ్రీ కాయిప్రకాశ్ (మృదంగం) పాల్గొన్నారు

రెండవ రోజు సభలో సరస్వతీ ప్రార్థనానంతరం కవి సమ్మేళనం జరిగింది సుమారు 50 మంది విద్వాంసులకు బిరుదప్రదానం చేశారు శ్రీ పీరుగంటి సీతారామాంజనేయులు భాగవతార్ హరికథాగానం చేశారు కాంజేళుల సూర్యనారాయణ ధన్యవాదాలు సమర్పించారు (స్వ వి)

ఆయుర్వేద ప్రచార సభలు

విజయవాడ మార్చి 14 ఆంధ్రవేద ఆయుర్వేదమండలి ఆధ్వర్యాన వివిధ ప్రాంతాలలో ఇటీవల ఆయుర్వేద ప్రచార కార్యక్రమాలు జరిగాయి విజయవాడ, భీమవరం గుంటూరు బిజేపురం విమర్శకొండ, కొవ్వూర్లు, పొట్లూరు కొండ్రప్పట్లు మొదలైన గ్రామాల్లో సభలు జరిగాయి వివిధ ప్రాంతాల్లో జరిగిన ఈ సభలలో ముక్కామల వెంకటశాస్త్రి, కవిరాజమోహన్ యం యస్ శాస్త్రి పర్తి వి. నాగభూషణం శివపురపు వేలు మాధవరావు, వి. ఎ. యస్ పాత్రుడు పాలకోడేటి శర్మ వి యస్ శాస్త్రి మాలి వెంకటసుబ్బారావు ఇట్టి సుబ్రహ్మణ్యశాస్త్రి, గవరయ్యవంతులు ఎ వి సుబ్బారావు అలిత భారతి లక్ష్మీ నరసింహాచార్యులు వల్లూరి సుబ్బారావు, ముళుగుల విశ్వేశ్వరశాస్త్రి, వెంకటేశ్వరశాస్త్రి, శ్రీమతి లక్ష్మీ నరసింహాలు, శ్రీ టి. శ్రీరాములు పిల్లా బత్తుని నారాయణరావు ముసే కృష్ణారావు మాలిపెట్టి, శాఖవయ్య శ్రీమతి జ కాళాబాయి శ్రీయుతులు వి రామారావు అబ్బూరు వెంకట సుబ్బయ్య వి వెంకటేశ్వరరావు వి. రామకృష్ణాచార్యులు యం పీతారామిరెడ్డి కె. వి యస్ అవధానులు ప్రసంగించారు.

ఈ కార్యక్రమాలతోబాటు శ్రీ అనంతలక్ష్మీపతి జన్మదినోత్సవం కవిరాజ మోహన్‌కు సన్మానం (పాలకోడేరు) జరిగాయి అంకాబటరం సుప్రసిద్ధ కూడా (తాడికొండ) ఏర్పాటైంది (స్వ వి)

ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అనుబంధ సంఘ సమావేశం

విజయవాడ మార్చి 14: భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వివిధ అనుబంధ సంఘ సమావేశం ఇటీవల స్థానిక అరండల్ సత్రంలో శ్రీ వేదుల జగన్నాథరావు అధ్యక్షతన జరిగింది

ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రి సంఘ కార్యకలాపాలను వివరించారు శ్రీ జగన్నాథరావు ప్రసంగిస్తూ మోటారు హోటళ్ల సినిమా మొదలైన వివిధ పరిశ్రమల కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనాలు నిర్ణయించాలని అన్నారు

శ్రీ నాన్నపరు సుబ్బారావు ప్రభృతులు ప్రసంగించిన తీపన, ఈ సంఘంవారు రాష్ట్ర సమావేశాలు వచ్చేనెల 2 3 తేదీలలో విశాఖపట్నంలో జరపాలని తీర్మానించారు.

విజయవాడ వార్తలు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 25: ఈ పట్టణ కాంగ్రెస్ అధ్వర్యాన కొత్తపేట మార్కెట్ వద్ద ఇటీవల గాంధి కళా సమితి ప్రారంభోత్సవం జరిగింది పట్టణ యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శిరిపురపు కోటేశ్వరరావు కాంగ్రెస్ పతాకను ఎగుర వేశారు కళా సమితి అధ్యక్షుడు శ్రీ తాయిన శ్రీరాములు అధ్యక్షతను కార్యకర్తల సమావేశం జరిగింది పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ముమ్మనేని వెంకట్రామయ్య అధ్యక్షతను రాత్రి బహిరంగ సభ జరిగింది పట్టణ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ దిట్టకవి వీరరాఘవయ్య శిరిపురపు కోటేశ్వరరావు జయలక్ష్మి ఆర్ట్ థియేటరు అధ్యక్షుడు శ్రీ కొంగిరాసి అప్పారావు మాట్లాడారు సమితి కార్యదర్శి శ్రీ బెవర కనకారావు వందన సమర్పణ చేశారు అనంతరం కమల్‌కుమార్ కుమారి రమణ పాట కచేరి జరిగింది.

* * *

ప్రసిద్ధ అనువాదకుడు శ్రీ నీలకంఠం రామమోహన్ గ్రంథాలయ హాలులో సమితి సాహితీ మండలి ఆధ్వర్యాన సన్మానం జరిగింది విద్వాన్ విశ్వం అధ్యక్షత వహించారు డాక్టర్ సత్యాల నరసిబాబు స్వాగతం చెప్పారు సర్వశ్రీ రెంటాల గోపాలకృష్ణ పిళ్ళా వెంకటరత్నం మాధవపురి వెంకటరత్నకవి గరిసత్యనారాయణ వేదాంతకవి కంభంమెట్టు సూర్యనారాయణరావు మాట్లాడారు సాహితీ మరెదలి నూతన పత్రికలను కొలువలను శ్రీ నీలకంఠంకు బహూకరించింది పట్టణంలోని వివిధ ప్రచురణ సంస్థలు కూడ బహుమతులు యిచ్చాయి. శ్రీ నీలకంఠం కృతజ్ఞత తెలియజేశారు మండలి కార్యదర్శి శ్రీ దొడ్డి రామారావు వందన సమర్పణ చేశారు

* * *

ఆర్ ఎం ఎస్ కై' డివిజన్ మానేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. పి. దాస్ బదిలీ అయిన సందర్భంలో కార్యాలయం ఉద్యోగులు విడ్కోలు సభ ఏర్పాటు చేశారు కొత్తగా మానేజింగ్ డైరెక్టర్‌గా వచ్చిన శ్రీ కె కె బక్షీ కూడ యీ సభలో పాల్గొన్నారు.

సభకు శ్రీ ఏ ఎం కాళ్ అధ్యక్షత వహించారు శ్రీయుతులు జి రామలింగం ఎం శ్రీనివాసన్ కె సూర్యనారాయణ పి వి కోటేశ్వరరావు మాట్లాడారు. శ్రీ ఎం వి విశ్వనాథన్ వందన సమర్పణ చేశారు.

* * *

పీరంగిపురం పెయింట్‌పాల్ కొత్తమ్మాలు వార్షికోత్సవం యీనెల 15 న గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. ఎస్ పాల్ అధ్యక్షతను జరిగింది ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి కొరి వార్షికవివేదికను చదివారు విద్యార్థులచే వివిధ వేషధారణ ఈ ఇళ్ళు, అమ్మబడును అను నాటిక ప్రదర్శించబడెను వివిధ పోటీలలో నెగ్గినవారికి అధ్యక్షుడు బహుమతులు విచ్చారు

శ్రీ పల్లికొండ రంగయ్య వందన సమర్పణ చేశారు

పశ్చిమ గోదావరి విశ్వకర్మ ఫెడరేషన్ సభ

తాడేపల్లిగూడెం, మార్చి 28 ఆంధ్రప్రదేశ్ విశ్వకర్మ ఫెడరేషన్ అనుబంధ సంస్థ పశ్చిమ గోదావరిజిల్లా విశ్వకర్మ ఫెడరేషన్ ఇటీవల ఇక్కడ శ్రీపరిటాల అప్పలాచార్యుల అధ్యక్షతన జరిగింది శ్రీ ముదపాక ముల్లేశ్వరం పు ప్రార్థనానంతరం శ్రీ పలబాటి సూర్యప్రకాశరావు సభికులకు స్వాగతం చెప్పారు శ్రీయుతులు బ ట్నాల కామరాజు గానుల రాధాకృష్ణయ్య, రాపాటి రామచంద్రయ్య, పల్లపల్లి మల్లికార్జునరావు, పిల్లేడ చిన్నయాచారి, అండలూరి పశ్చాజీ, బట్టా సూర్యప్రకాశరావు, ప్రసంగించిన తర్వాత వివిధ శిల్పములు ప్రదర్శితాలయ్యాయి

ఈ సభవారు నారాయణపురంవద్ద జరిగే పరిశ్రోదయ నగరంలో శిల్పకళా ప్రదర్శన ఏర్పాటు చేసేందుకు, ఏప్రియల్ ఆఖరి వారంలో జిల్లా మహాజన సభలు తాడేపల్లిగూడెంలో జరిపేందుకు నిశ్చయించారు.

శ్రీ పట్నాల సన్యాసిలింగాచార్యుల వందన సమర్పణలో సభ ముగిసింది.

తాలూకా మహాసభ

తాడేపల్లిగూడెం తాలూకా విశ్వకర్మ ఫెడరేషన్ మహాజన సభ ఇటీవల ఇక్కడ కారణా గ్రంథాలయంలో జరిగింది పెంటపాడు పంచాయతీ అధ్యక్షులు శ్రీ బట్టా సూర్యప్రకాశరావు అధ్యక్షత వహించారు. శ్రీ ముదపాక ముల్లేశ్వరరావు ప్రార్థనానంతరం శ్రీ పట్నాల సన్యాసిలింగాచార్యులు సభా సదుపాయం స్వాగతం చెప్పారు

శ్రీయుతులు గంటి రామారావు పల్లపాటి సూర్యప్రకాశరావు ధనకోశ్వరరావు పాపాచార్యులు, గాజాలరాధాకృష్ణయ్య ప్రసంగించారు శ్రీ అండలూరి సత్యాజీ వందన సమర్పణలో సభ ముగిసింది

కాశ్మీర్ ప్రాంతంనుంచి పాక్ సేనల్ని తరిమివేయక తప్పదు

దురాక్రమణలో చైనా పాకిస్తాన్ల సైదోడు ధోరణివల్ల ప్రమాదం: బక్షీ హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 28 కాశ్మీర్‌లో పాకిస్తాన్ జరిపిన దురాక్రమణను అవకాశంగా తీసుకొని, చైనా కూడా మన హద్దులను అతిక్రమించిందనీ, కనుక చైనా చర్యలూలంగా మనం పాకిస్తాన్ దురాక్రమణవల్ల ఏర్పడిన పరిస్థితి తీవ్రతను మరల విస్మరించరాదని బక్షీ సలాం మహమ్మద్ హెచ్చరించినట్లు తెలిసింది

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో కాశ్మీర్ వ్యవహారాలను చూస్తూంటుంటే బ్రిటిష్ కాలంలో మన దేశంలో మన్నా మరో కాశ్మీర్ ప్రత్యేక ఇంకా ఇట్లా అన్నట్లు తెలిసింది

రష్యా, కాశ్మీర్ భారత దేశంలో అంతర్భాగమని ఎన్నడో గుర్తించింది కాని చైనా మొదటినుంచీ ఈ విషయమై కోరి తికమకపడుతూ వూరుకొన్నది ఇప్పుడు లడక్‌లో సుమారు 12 వేల చదరపు మైళ్ళ ప్రాంతం ఆక్రమించుకున్నది భారతదేశం అంతర్భాగమైన జమ్మూ కాశ్మీర్ ప్రాంతంనుంచి విదేశీ సేనలన్నిటినీ వెళ్ళగొట్టటం ఇవ్వాళ కాశ్మీర్ కేగాక జరిగి తీరుతుందనటంలో కాస్త సందేహంలేదు.

భారత్‌పై చైనా ఆక్రమణను శాంతిసంఘం ఖండించాలి

మా జీ కమ్యూనిస్టుల ప్రదర్శన

న్యూఢిల్లీ మార్చి 28: ప్రపంచశాంతి సంఘం అఖిల సర్వసభ్య సమావేశం వేటి మధ్యాహ్నం విజ్ఞానభవన్‌లో ప్రారంభమయ్యేముందు 12 మంది నేషనల్ మార్క్సిస్టు అసోసియేషన్ కార్యకర్తలు విజ్ఞాన భవనం ముందు ప్రశాంతంగా ప్రదర్శనలు జరిపారు

చైనా ప్రతినిధి వర్గాన్ని శాంతి సంఘం ఖండించే వ్రాతలు గల ఎర్ర జెండాలతో ఇద్దరు కార్యకర్తలు విజ్ఞాన భవన్ ప్రధాన ద్వారంలో అడ్డంగా పడుకొన్నారు

భారత్‌పై చైనా ఆక్రమణను ప్రపంచ శాంతి సంఘం ఖండించాలి 'చైనాను భారత్ ప్రజలు బలపరుస్తున్నారనుకోవడం తి—వింగ్—లు (చైనా ప్రతినిధి) అవివేకము అని నినాదాలిచ్చారు

(ఒక సభలో చైనా ప్రతినిధి శ్రీ తియు సరిహద్దు సమస్యపై చైనా చైనీయులు కొంతమంది భారతీయులు బలపరచారని పేర్కొన్నారు)

ప్రపంచశాంతి సంఘం సమావేశం హోస్సాపద కైసరి భారత—చైనా సరిహద్దుపై ఘర్షణ (తర్కుల నుండి తరువు కాపాడుకోడానికి అధ్యక్షుడు సుందరలాల్ నేను మాలిక తటంగా నెహ్రూ అధికారాన్ని ఉపయోగించుకుంటున్నాడు అని వ్రాయబడిన కరపత్రాలను నేషనల్ మార్క్సిస్టు అసోసియేషన్ వారు పత్రికా విలేకరులకు పంచారు

జాతీయ స్వాతంత్ర్యము, పనుల రద్దు విషయాలపై అందుకు సంబంధించిన సంఘం యింకా వివేదికను పూర్తిచేయ వందువ సర్వసభ్య సమావేశము సాయంత్రం 6—30 గం కు వాయిదా పడింది

—మాజీ కమ్యూనిస్టులు నేషనల్ మార్క్సిస్టు అసోసియేషన్" ను క్రొత్తగా ఏర్పరచారు



మెరోలిన్
దుర్వాసనను పోగొట్టు
ఔషధీకృతమైన క్రొత్త
టాయిలెట్ సబ్బు

వెజిటుబుల్ సోప్ వర్క్సు, కాలికట్

5 వ వారం

పాతగన్ పితృభక్తి

తల్లి ఇచ్చిన ఆజ్ఞ

సత్యకళ్యాణ చిత్రపు నాగాయమ్మ, B.A.,
శ్రీమతి గణేశన్, ఎన్ వి రంగారావు సంభిరూర్
పొట్టి యం యస్ కాజం, పంతరీబాయి నటించినది

—సమయోగ

ఈ సంవత్సరం కాష్ట్రపతి ప్రశంసాపత్రం పొంది

పేద రైతు గంగాబహుమాత్రేమ

6 వ వారం

కాశీకపూర్, పద్మిని, ప్రొడ్. ర మ్యూజిక్ - శంకర్ జైకిషన్

విజయవాడ-శ్రీనివాసా టాకీస్ C కాకినాడ శ్రీలక్ష్మి B సూర్యాగం - శ్రీ సరస్వతీ పిక్చర్

అనంద నిలయములైన గృహాలలో గ్రామఫోన్‌లు



1961 మార్చికి క్రొత్త రికార్డులు

N 96187 సందగిరి బంగారు మూటయ్య / కోటి రత్నయం } పి. లీల & ఎ. అబ్బయ్య
N 96185 అందాల చెలి / పల్లో కియర్ } పి. బాలేశ్వర్
N 96186 పట్టుంది నంది కొండ / పంచపర్వ ప్రకాశ } బృంద & ఎస్ కె. పెద్దన్న

"భక్త జయదేవ" చిత్రం

N 69669 ప్రళయ పయోధి జలె పార్టు I / " " " పార్టు II } ఘంటసాల

"ఉషా పరిణయం" చిత్రం

N 69654 మన ప్రేమ గాథ / ఒట్టేసుకో ఒట్టేసుకో } ఘంటసాల & పి. లీల / పిఠాపురం & కె. రాణి

HIS MASTER'S VOICE
The Hallmark of Quality

అనుమతి పొందిన డీలర్లు:

లక్ష్మీ కళేశ్వర ట్రేడింగ్ కంపెనీ (డిస్ట్రిబ్యూటర్లు) భీమవరం
విజయ & కంపెనీ గుంటూరు
విజయ బ్రదర్స్ గుంటూరు
గిరి & కంపెనీ కాకినాడ
విజయ & కంపెనీ మచిలీపట్నం
కె వి రావు & సన్స్ రాజమండ్రి
దుర్గా వెంకటరమణయ్య
విజయ సైకిల్ & ఫ్యాన్సీ షాప్ ఏలూరు
పి. శ్రీరాములు
శ్రీ వెంకటేశ్వర & కంపెనీ
రేడియో హోటల్ పాడు
ఆఫీసర్ షాప్ & మెడికల్ స్టోర్స్ కొండాపల్లి గవర్నమెంటు హాస్పిటల్ వాడ
ఆఫీసర్ షాప్ & మెడికల్ స్టోర్స్

Printed and Published for Nageswara Rao Estates by S. RadhaKrishna, at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street, Editor Sambhu Prasad, Phone Madras 2544 & 21747

ఇండియన్ ఎయిర్‌లైన్స్

ప్రకటన

వేసంగికి కొత్తవేళలు

1961 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి

వివరాలకు దయచేసి మీ ట్రావెల్ ఏజెంట్‌నుగాని లేదా మీ సమీపంలోగల ఐఎస్ బుకింగ్ ఆఫీసులోగాని కనుక్కోండి

INDIAN AIRLINES
5 & 6, మౌంట్ రోడ్, మద్రాసు